క్లుప్తంగా

నేటి నుంచి ప్రతిష్ఠాపనోత్సవం

తాండూరు రూరల్: మండల పరిధి జినుగుర్తి గ్రామంలో నేటి నుంచి మూడు రోజుల పాటు ధ్వజస్తంభ, బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవ తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆదివారం గణపతి పూజ దేవత ఆహ్వానం, 29న పుష్పాధివాసం, జలాధివాసం, ధాన్యధివాసం అంజనేయ స్వామి ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన, 30న బొడ్రాయి ప్రతిష్ఠాపన ఉంటుందని వెల్లడించారు.

పీసీసీ ఓబీసీ కన్వీనర్ సునీతకు సన్మానం



సునీత సంపత్‌కుమార్ దంపతులను సన్మానిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

తాండూరు రూరల్: పీసీసీ ఓబీసీ కన్వీనర్ సునీతను శనివారం అంతారంతండా వాసులు ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, శాలువా కప్పి సన్మానించారు. అనంతరం వారు మాట్లాడారు. కాంగ్రెస్ అధిష్టానం సునితను ఓబీసీ కన్వీనర్‌గా నియమించడం శుభపరిణామం అని కొనియాడారు. కార్యక్రమంలో రాంజీ రాథోడ్, రాజు రాథోడ్, గోవింద్, దాసు, నర్సింగ్, సంతోష్, దేవా, హన్మంత్, రాము, నారాయణ, రాజుపవార్, హీరా, రమేష్ తదితరులు ఉన్నారు.

వీధి నాటకం వాల్ పోస్టర్ ఆవిష్కరణ



వీధి నాటకం వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న శరత్‌కుమార్ రెడ్డి

దోమ: కళాకారులను ప్రోత్సహించి, అంతరించిపోతున్న వీధి నాటకాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్‌కుమార్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధి మోత్కూర్‌లో మే 3వ తేదీ నుంచి ప్రారంభమయ్యే శ్రీ వేంకటేశ్వర మహాత్యం వీధి నాటక వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం చెంచుకాలనీలో అనారోగ్యంతో మృతి చెందిన అంజిలయ్య మృత దేహానికి నివాళులర్పించి, కుటుంబీకులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఇందులో కృష్ణయ్య, మల్లేశ్, లక్ష్మయ్య, కృష్ణయ్య, శ్రీనివాస్, మల్లేశ్, బిచ్చయ్య, నర్సింహులు, అంజి తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి నిజరూప దర్శనం



మూలమూర్తి

కొడంగల్: పట్టణంలోని బాలాజీనగర్‌లో వెలసిన పద్మావతీ సమేత శ్రీ మహాలక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం స్వామి వారికి సుగంధ ద్రవ్యాలతో అభిషేకం చేశారు. ఆలయ అర్చకులు శ్రీవారి మూలమూర్తికి ప్రత్యేక పూజలతో అభిషేకం నిర్వహించారు. వైఖానస ఆగమ శాస్త్రోక్తంగా పూజలు, కైంకర్యాలు జరిగాయి. పాలు, పెరుగు, తేనె, నెయ్యి, పసుపు, చందనం వంటి సుగంధ ద్రవ్యాలతో మూలమూర్తికి అభిషేకం చేశారు. శ్రీవారు భక్తులకు నిజ రూపంలో దర్శనం ఇచ్చారు. అనంతరం అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

అనాథలకు నాణ్యమైన భోజనం వడ్డించాలి



నిర్వాహకులతో మాట్లాడుతున్న జడ్జి

పరిగి: బాలసదనం అనాథ పిల్లలకు నాణ్యమైన భోజనం వడ్డించాలని జూనియర్ సివిల్ కోర్టు జడ్జి నాగుల శిల్ప సూచించారు. శనివారం పట్టణ కేంద్రంలోని బాలసదనంను ఆమె సందర్శించారు. పిల్లలకు ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు, భోజనం ఎలా అందిస్తున్నారనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడారు. వారికి కావాల్సిన సౌకర్యాల గురించి తమకు చెబితే.. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించే విధంగా కృషి చేస్తామని ఆమె వెల్లడించారు. కార్యక్రమంలో కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోండి

చేవెళ్ల: ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పుష్పలత సూచించారు. మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య భవనంలో శనివారం ఓటుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో మహిళా సంఘాల్లోని సభ్యులంతా తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

బీజేపీతోనే అవినీతిరహిత పాలన



మోమిన్‌పేట: బీజేపీకి ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న లక్ష్మారెడ్డి



కుల్కచర్ల: మందిపల్ గ్రామంలో..

- మోదీతోనే దేశాభివృద్ధి
- అర్హులందరికీ కేంద్ర సంక్షేమ ఫలాలు
- ఇంటింటి ప్రచారంలో బీజేపీ శ్రేణులు

మోమిన్‌పేట: కేంద్ర ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికి అందాయని బీజేపీ మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి అన్నారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో శనివారం కోల్కుంద గ్రామంలో చేవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి మద్దతుగా ఆ పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం చేశారు. దశాబ్ద కాలంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల గురించి ఓటర్లకు వివరించారు. అనంతరం నాయకులు మాట్లాడారు. మోదీ పాలనలో ఎక్కడా ఎలాంటి అలజడులు లేకుండా దేశం ప్రశాంతంగా ఉందని, అదంతా ఆయన తీసుకున్న నిర్ణయాల వలనే అని పేర్కొన్నారు. బీజేపీతోనే అభివృద్ధి, అవినీతి రహిత పాలన సాధ్యమన్నారు. నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పనిచేసే మోదీ మరోసారి ప్రధాని కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అందుకు కొండాను ఆశీర్వదించి, చేవెళ్లను ప్రధానికి కానుకగా ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మల్లేశ్ యాదవ్, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు మహిపాల్, మండల ప్రధాన కార్యదర్శి రాఘవేందర్‌రెడ్డి, కార్యదర్శి నర్సింహ్మారెడ్డి, నాయకులు రాఘునాథ్ రెడ్డి, వెంకట్‌రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, సంగారెడ్డి, భాస్కర్, వెంకట్, నగేశ్ తదితరులు ఉన్నారు.



తాండూరు టౌన్: గుమస్తానగర్‌లో..



తాండూరు రూరల్‌లో..

కేంద్రం నిధులతోనే అభివృద్ధి

కుల్కచర్ల: అవినీతిరహిత పాలన బీజేపీతోనే సాధ్యమని ఆపార్టీ చౌడాపూర్ మండల అధ్యక్షుడు బంధయ్య అన్నారు. మందిపల్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామాల్లో కొనసాగిన ప్రతి అభివృద్ధి పనిలో కేంద్ర ప్రభుత్వ నిధులే ఉన్నాయని తెలిపారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులకు నిధులు కేటాయించడం, దేశాన్ని ప్రపంచం మెచ్చేవిధంగా తీర్చిదిద్దిన ఘనత బీజేపీ ప్రభుత్వానికే దక్కుతుందని స్పష్టం చేశారు. దేశం మరింత అభివృద్ధి చెందాలంటే మోదీ మరోసారి ప్రధాని కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అందుకు పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి ఓటువేసి, చేవెళ్లను ప్రధాని మోదీకి కానుకగా ఇద్దామని పిలుపునిచ్చారు. ఇందులో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, జిల్లా ఎస్సీమోర్చా కార్యదర్శి శ్రీనివాసులు, నాయకులు నర్సోజీ, నరేష్, బాల్‌రాజ్, నరేష్ కుమార్, ప్రవీణ్, మహేశ్, వెంకటేశ్, వేణు, సంతోష్, హరికృష్ణ, నరేష్, రమేష్, నవీన్, చెన్నయ్య, సైదుపల్లి నరేష్, వెంకటేశ్, రాము తదితరులు పాల్గొన్నారు.

గుమస్తానగర్‌లో..

తాండూరు టౌన్: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో తాండూరు పట్టణం గుమస్తానగర్‌లో బీజేపీ శ్రేణులు ఇంటింటికీ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ఓటర్లకు వివరించారు. అనంతరం మాట్లాడారు. ప్రజా సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తున్న బీజేపీ.. తిరిగి అధికారంలోకి రావాలంటే ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించి, పార్టీని బలపర్చాని కోరారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షుడు జహీర్ అబ్బాస్, నాయకులు గాజుల శాంత్‌కుమార్, వీరన్న, రాంచందర్, గాజుల శివకుమార్, శివశరనప్ప, కిరణ్‌ముదిరాజ్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

అంతారంలో..

తాండూరు రూరల్: మండల పరిధి అంతారం గ్రామంలో కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి మద్దతుగా బీజేపీ శ్రేణులు ఇంటింటి ప్రచారం చేశారు. మోదీ సుభీక్ష పాలన కొనసాగాలంటే కమలం గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

అవకాశవాదులకు ఓటేస్తే..

కుల్కచర్ల: అవకాశవాదులకు ఓటేస్తే ప్రాంతం వెనుకబాటుకు గురవుతుందని కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి అన్నారు. మండల పరిధి రాంనగర్ గ్రామపంచాయతీలోని సూర్యనాయక్‌తండా, గోప్యానాయక్‌తండాల్లో ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. నిజాయతీ, సేవాగుణం ఉన్న బీజేపీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు.


దేశం, ధర్మం కోసం

కొడంగల్: దేశం కోసం.. ధర్మం కోసం మరోసారి బీజేపీని ఆదరించాలని ఆ పార్టీ శ్రేణులు కోరారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మండల పరిధి పర్సాపూర్, మున్సిపల్ పరిధి శాంతినగర్ కాలనీలో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా దశాబ్ద కాలంలో మోదీ చేసిన అభివృద్ధి పనులు, అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం మాట్లాడారు. నరేంద్ర మోదీ మరోసారి ప్రధాని అయితేనే దేశం సుభిక్షంగా ఉంటుందని చెప్పారు. అందుకు పార్టీ పాలమూరు ఎంపీ అభ్యర్థి డీకే అరుణకు ఓటు వేసి గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి సూరారం రాకేశ్, మున్సిపల్ అధ్యక్షుడు గంటి సర్వేశ్వర్, బూత్ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న కమలనాథులు

రవి అస్తమిస్తున్న వేళ..



సూర్య భగవానుడు అస్తమిస్తున్న వేళ.. ఈ సుందర దృశ్యం ఆవిష్కృతమయింది. శనివారం సాయంత్రం సంధ్యాసమయాన తొలుత తెలుపు, తర్వాత ఎరుపు ఆ తర్వాత పసుపు వర్ణంలోకి మారి వీక్షకులకు కనువిందు చేస్తున్న రవి ప్రతిబింబాన్ని 'సాక్షి' కెమెరా క్లిక్‌మనిపించింది. –ధారూరు

నియామకం



రమేష్

బంట్వారం: కాంగ్రెస్ పార్టీ సల్బత్తాపూర్ గ్రామ కమిటీ ఎస్సీసెల్ అధ్యక్షుడిగా రమేష్‌ను నియమించారు. ఈ మేరకు ఆయనకు శనివారం వికారాబాద్ పట్టణంలో ఎస్సీసెల్ జిల్లా ప్రతినిధులు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. తనకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని చెప్పారు. ఎస్సీలను ఏకం చేసి, లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థిని గెలిపిస్తానని ధీమా వ్యక్తంచేశారు. సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్, పార్టీ ఎస్సీసెల్ రాష్ట్ర, జిల్లా స్థాయి ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

చరిత్రలో బీఆర్ఎస్‌ది ప్రత్యేక స్థానం



ఆవిర్భావ వేడుకల్లో పార్టీ శ్రేణులు



అనంతగిరి: బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆనంద్

- ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న గులాబీ
- పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి

యాలాల: దేశ చరిత్రలో రాజకీయ పార్టీల ప్రస్థానంలో బీఆర్ఎస్‌ది ప్రత్యేక స్థానమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు చందాపురం రవీందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో పార్టీ 23వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా.. పార్టీ జెండాను ఆవిష్కరించి, ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడారు. రాష్ట్ర సాధన కోసం ప్రజలను ఏకతాటిపై తీసుకువచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. త్యాగాల పునాదుల మీద పుట్టి, ప్రత్యేక రాష్ట్రం సాధించిన బీఆర్ఎస్.. పదేళ్ల పాలనలో తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిందని పేర్కొన్నారు. రైతుబంధు, రైతుబీమా, ఆసరా, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ తదితర సంక్షేమ పథకాలతో రాష్ట్ర ప్రజల గుండెల్లో గూడు కట్టుకుందని వెల్లడించారు. ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. అభివృద్ధిని మరిచిందని విమర్శించారు. తాండూరులో రూ.66 కోట్ల అభివృద్ధి పనులకు ఆటంకం కలిగించి, నిధులను సద్వినియోగం చేసుకోవడం లేదని మండిపడ్డారు. కార్యక్రమంలో ఈజీఎస్ స్టేట్ కౌన్సిల్ మాజీ సభ్యుడు ఆకుల శివకుమార్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బస్వరాజ్, మాజీ సర్పంచ్‌లు వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌గౌడ్, సొసైటీ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు బుడిగజంగం యాదప్ప, గణేశ్, రవికుమార్, విక్రాంత్, రాంచంద్రారెడ్డి, మల్లేషం, కృష్ణకుమార్, లచ్చు నాయక్, రాజునాయక్, యాదప్ప తదితరులు ఉన్నారు.

అనంతగిరిలో..

అనంతగిరి: బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం వికారాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డితో కలిసి జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆయా మండలాల అధ్యక్షులు, జిల్లా సీనియర్ నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం

కుల్కచర్ల: చాపలగూడెం గ్రామానికి చెందిన లక్ష్మయ్య అనే వ్యక్తి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. విషయం తెలుసుకున్న కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్‌కుమార్ రెడ్డి శనివారం బాధితున్ని పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. ఇందులో మాజీ సర్పంచ్ లక్ష్మణ్, నాయకులు బసప్ప, అంజి, నర్సింలు, గోపాల్ పాల్గొన్నారు.

అంత్యక్రియలకు..

దోమ: మండల పరిధి బొంపల్లిలో కొనగాళ్ల లాలయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న విశ్రాంత ఏఎస్ఐ అంతిరెడ్డి శనివారం మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబీకులను పరామర్శించి, అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. ఇందులో మాజీ సర్పంచ్ గందె రాములు, మాజీ ఎంపీటీసీ వెంకట్, మాజీ వార్డు సభ్యులు బోయిని చంద్రశేఖర్ ముదిరాజ్, గ్రామస్తులు నర్సింహరెడ్డి, మల్లారెడ్డి, బషీర్, భాస్కర్, హైమద్, యాదయ్య, ప్రభాకర్, హన్మయ్య ఉన్నారు.



ట్రాక్టర్ నీడలో సేదతీరుతున్న కూలీలు

కూలీ.. ఎండకు తల్లడిల్లి

బొంరాస్‌పేట: జాతీయ ఉపాధిహామీ పథకంలో పని చేస్తున్న కూలీలు వేసవితాపానికి అల్లాడుతున్నారు. నిలువనీడ లేక నీరసించిపోతున్నారు. కూలీలు పని చేసే ప్రదేశంలో సౌకర్యాలు కల్పించాలనే నిబంధనలు ఉన్నప్పటికీ.. వాటిని సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని చెప్పడానికి ఈ చిత్రమే నిదర్శనం. శనివారం మండల పరిధి తుంకమెట్లలో ఒంద్రుమట్టి పనులు చేస్తున్న కూలీలు సేదతీరేందుకు నిలువ నీడలేకపోవడంతో ట్రాక్టర్ పక్కనే ఇలా కూర్చొని, భానుడి ప్రతాపం నుంచి కాస్త ఉపశమనం పొందారు.

పతి కోసం.. సతి ప్రచారం



ప్రచారం చేస్తున్న రంజిత్ రెడ్డి సతీమణి సీతాదేవి

తాండూరు టౌన్: కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి గెలుపుకోసం ఆయన సతీమణి సీతాదేవి విస్తృత ప్రచారం చేస్తున్నారు. శనివారం ఆమె మున్సిపల్ పరిధిలో ఇంటింటికీ తిరిగి రంజిత్‌రెడ్డికి మరోసారి అవకాశం ఇవ్వాలని ఓటర్లను కోరారు. అనంతరం ఆమె మాట్లాడారు. బీజేపీ పదేళ్ల కాలంలో దేశ ప్రజలకు చేసిందేమీ లేదని ఆరోపించారు. పేదల అభ్యున్నతికి ఏనాడు పాటుపడలేదని విమర్శించారు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన అనతి కాలంలోనే కాంగ్రెస్.. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని తెలిపారు. అలాగే కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరితే.. నిరుద్యోగ సమస్యతో పాటు, దేశ ఆర్థికాభివృద్ధి మెరుగుపడుతుందని పేర్కొన్నారు. అందుకు హస్తం గుర్తుకు ఓటేసి, రంజిత్‌ను గెలిపించాలన్నారు. ప్రచారంలో ఆర్యవైశ్య రాష్ట్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ కల్వ సుజాత, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సతీమణి అరుణ, ఓడీసీ రాష్ట్ర సెల్ కన్వీనర్ సునీత, కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు శోభారాణి, మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న, పెద్దేముల్ వైస్ ఎంపీపీ మధులత, కౌన్సిలర్లు నీరజ, రత్నమాల తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో పలువురి చేరిక



పార్టీలో చేరిన వారితో కొండా తనయుడు విశ్వజిత్

అనంతగిరి: వికారాబాద్ మండలం పెండ్లిమదుగు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బుచ్చిరెడ్డి తన అనుచరులతో కలిసి శనివారం చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తనయుడు విశ్వజిత్‌రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా కొండా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ముచ్చటగా మూడోసారి మోదీ ప్రధాని కావడం ఖాయమని ఆశాభావం వ్యక్తంచేశారు. గ్రామాలు నేడు అభివృద్ధి దశలో ఉన్నాయంటే కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులే అందుకు కారణమని పేర్కొన్నారు. యువమోర్చా జిల్లా అధ్యక్షుడు సాయిచరణ్‌రెడ్డి మాట్లాడుతూ యావత్ యువత బీజేపీవైపు చూస్తుందని తెలిపారు. మచ్చలేని నాయకుడు విశ్వేశ్వర్‌రెడ్డి అని, తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేశారని గుర్తుచేశారు. ఈ సారి తప్పకుండా చేవెళ్ల ఎంపీ స్థానాన్ని బీజేపీ గెలుచుకుంటుందని ధీమా వ్యక్తంచేశారు. ఇందులో పార్టీ మండల అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు వర్ధనందు, సత్యనారాయణరెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు కార్యకర్తల సమావేశం

పూడూరు: మండల పరిధి మన్నెగూడ సమీపంలోని ఫాంహౌస్‌లో ఆదివారం కాంగ్రెస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జరగనుందని పార్టీ మండల అధ్యక్షుడు సురేందర్ తెలిపారు. సాయంత్రం సాయంత్రం 5 గంటలకు జరిగే సమీక్షకు ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డిలు హాజరవుతారని పేర్కొన్నారు. కావున నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున రావాలని కోరారు.

ఉపాధిహామీ తెచ్చింది కాంగ్రెస్సే..



కుల్కచర్ల: ఇప్పాయిపల్లి గ్రామంలో ఉపాధికూలీలతో మాట్లాడుతున్న నేతలు

- యూపీఏ హయాంలో ఏకకాలంలో రుణమాఫీ
- అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు
- దేశం సుభిక్షంగా ఉండాలంటే రాహుల్ ప్రధాని కావాలి
- ఇంటింటి ప్రచారంలో హస్తం శ్రేణులు

పూడూరు: యూపీఏ హయాంలోనే ఏకకాలంలో రైతులకు రుణమాఫీ అయిందని డీసీసీ ప్రధాన కార్యదర్శి పెంటయ్య అన్నారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో శనివారం మండల పరిధి సోమన్‌గుర్తి, అంగడిచిట్టంపల్లి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఒరిగింది ఏమి లేదని, మాయమాటలు, అంకెల గారడీ తప్ప.. పేదల సంక్షేమం పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. ఉపాధిహామీ పథకం ద్వారా పేదలకు కాంగ్రెస్ పార్టీ పని కల్పించిందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిందని పేర్కొన్నారు. పేదలు అభ్యున్నతి చెందాలంటే కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ రావాలన్నారు. అందుకు పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డికి ఓటు వేయాలని కోరారు. పీఏసీఎస్ చైర్మన్ సతీష్‌రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు కద్మూరు ఆనందం, డీసీసీ కార్యదర్శి శకీల్, పార్టీ మండల అధ్యక్షుడు సురేందర్, నాయకులు భాస్కర్, చెన్నయ్యగౌడ్, రమేష్‌కుమార్, అమర్‌నాథ్, అంజయ్య, శేఖర్, జాఫర్, తదితరులు పాల్గొన్నారు.

దౌల్తాబాద్‌లో..

దౌల్తాబాద్: పార్లమెంట్ ఎన్నికల్లో నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల పరిధి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేశారు. మామిడికుంట, దౌల్తాబాద్, ఇందాపూర్, సురాయిపల్లి, తిమ్మారెడ్డిపల్లి, నాగసార్, తిర్మలాపూర్ తదితర గ్రామాల్లో పర్యటిస్తూ.. పార్టీ అమలు చేయనున్న మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. దేశం సుభిక్షంగా ఉండాలంటే రాహుల్‌గాంధీ ప్రధాని కావాలని, అందుకు కాంగ్రెస్‌కు ఓటు వేయాలని కోరారు. పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్రావు, నాయకులు వీరన్న, వెంకట్ రెడ్డి, దస్తప్ప, రెడ్డిశ్రీనివాస్, నర్సింలు ఉన్నారు.


కేంద్రంలో కొలువుదీరేది కాంగ్రెస్సే

కుల్కచర్ల: కేంద్రంలో రానున్నది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ మేనని డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి అన్నారు. మండల పరిధి ఇప్పాయిపల్లిలో పార్టీ ఎంపీ అభ్యర్థి బావమరిది చెన్నారెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందాలన్న సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. మరికొన్ని రోజుల్లో ప్రజలు కోరుకున్న విధంగా మరిన్ని సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందించనుందని పేర్కొన్నారు. ఇందులో పార్టీ బ్లాక్ బి అధ్యక్షుడు భరత్ కుమార్, మండల అధ్యక్షుడు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, ఎంపీటీసీ ఆనందం, యువజన విభాగం అధ్యక్షుడు జంగయ్య, నాయకులు బాల్ రెడ్డి, విఠల్, కుమ్మరి స్వామి, అంజిలయ్య, జలీల్, పెంటమీది వెంకటయ్య ఉన్నారు.

ఉపాధి కూలీలకు మేలు

బొంరాస్‌పేట: దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఉపాధి కూలీలకు మేలు కలుగుతుందని వాటర్‌షెడ్ మాజీ చైర్మన్ వెంకటయ్య అన్నారు. మండల పరిధి తుంకిమెట్లలో ఉపాధిహామీ పనులను పర్యవేక్షించి, కూలీలతో కలిసి పనిచేశారు. అనంతరం మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి వస్తే.. ఉపాధి కూలీలకు దినసరి కూలీ రూ.400 అందజేస్తామని వెల్లడించారు. ఎన్నికల అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలన్నీ నెరవేరుతాయని మాజీ వైస్‌ఎంపీపీ దేశ్యానాయక్ పేర్కొన్నారు. ఇందులో పార్టీ నాయకులు మేగ్యానాయక్, అనీఫ్, మోహన్‌రెడ్డి, అంజిలయ్య ఉన్నారు.


వంశీని గెలిపించుకుందాం..



ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కొడంగల్: లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి వంశీచందర్‌రెడ్డిని గెలిపించుకుందామని ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పిలుపునిచ్చారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా మండల పరిధి గ్రామాల్లో పార్టీ శ్రేణులు పర్యటించారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ఓటర్లకు వివరించారు. అనంతరం మాట్లాడారు. రేవంత్‌రెడ్డి కొడంగల్ నుంచి గెలిచి, ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గెలిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని వెల్లడించారు. మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఉషారాణి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు ఏన్గుల భాస్కర్, పీఏసీఎస్ చైర్మన్ శివకుమార్ గుప్తా, పీసీసీ సభ్యుడు మహ్మద్ యూసుఫ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణంరాజు, పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, నాయకులు మురహరి వశిష్ఠ, వెంకటయ్య గౌడ్ పాల్గొన్నారు.

పార్టీకి కార్యకర్తలే అండ



కార్యకర్తల సమావేశంలో రితిక్‌రెడ్డి

పరిగి: దేశ ప్రజలు కాంగ్రెస్ పాలన కోరుకుంటున్నారని పీసీసీ సభ్యుడు డాక్టర్ రితిక్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధి రాపోల్, యాబాజిగూడ, నర్సయ్యగూడలో పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. పార్టీకి కార్యకర్తలే కొండంత అండ అని, పార్టీ గెలుపుకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కష్టపడి పనిచేసే వారికి భవిష్యత్తు ఉంటుందని వెల్లడించారు. ఇంటింటికి వెళ్లి, కాంగ్రెస్ ఆధ్వర్యంలో దేశం ఎలా అభివృద్ధి చెందిందో, ప్రస్తుతం రాష్ట్రంలో ఎలాంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తుందో ఓటర్లకు వివరించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, పార్టీ గెలుపునకు పాటుపడాలని కోరారు. యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగవర్ధన్, ఎంపీ అభ్యర్థి తనయుడు సిద్ధార్థ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకుడు రామకృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.